బ్రహ్మయ్య మాష్టారి శవం కాల్తోంది. నిర్మలంగా వున్న ఆకాశంలోకి, ఎర్రని నాలికలు చాచుకుని, మంటలు ఉధృతంగా ఎగురుతున్నాయి.

'బాబూ ... మాకు శలవిప్పించండి ...' అంటూ వాహకులు ముగ్గురూ, తడిబట్టలతో ఎదురుగా నిల్చున్నారు. వారికేసి చూశాను.

ముగ్గురూ పీకలమొయ్యా తాగివున్నారు కళ్లు ఎర్రగా వున్నాయి. అప్పుడే స్నానంచేసి వచ్చిన వాళ్ల తలల మీంచి నీళ్ళు బొట్లు బొట్లుగా, వారి బలిసిన ఛాతీలమీద, కడుపుల మీద పడు తున్నాయి.

ఇలావున్న వీళ్ళు మాష్టారి శవాన్ని ఎలా మోసుకొచ్చారా — అని ఆశ్చర్యమేసింది.

ఏం మాట్లాడకుండా జేబులో చెయ్యి పెట్టి, ఇరవై రూపాయల నోటు తీసి ఇవ్వబోయాను.

'అదేటిబాబూ ... దిక్కులేని పంతులు శవం, తమరు పున్నెం కట్టుకున్నారు. మీ దగ్గిర డబ్బు పుచ్చుకుంతామా? మీ పున్నెంలో మాకూ బాగం వున్నండి బాబూ ... ఎల్తొత్తాం...' అంటూ ముగ్గురూ నిష్క్రమించారు.

చుట్టూ కలియజూశాను. అంతా నిర్మానుష్యం. సూర్యుడు 'అస్తమించడానికి' సన్నిద్ధౌతున్నాడు. పడమరదిక్కు, సిందూరం, బంగారం కలిసిన రంగులో వుంది. నడి లేకుండా శ్రద్ధగా వీచే గాలి, పంతులుగారి శవాన్ని అతిసునాయాసంగా దహించివేస్తోంది. నిన్నా, మొన్నా కాల్చిన చితుల చివరి దృశ్యాలు, ఉదయమే ఎవరో పసివాడి శవాన్ని కప్పెట్టిన గుట్ట, అరగంట క్రితమే అక్కడి ఓ తులసికోట మీద పెట్టిన నూనె ప్రమిదలో, గాలికి ఇటూ అటూ ఊగుతున్న జ్యోతి 'ఇంకెంతసేపు, తొందరగా వెళ్లవయ్యా మహానుభావా! మాకు చాలా పనులున్నాయి.' అని, కొన్ని ఆకాశంలో సూర్యుడికేసీ, మరి కొన్ని నాకేసీ, కోపంగా దూరం నుండి చూస్తున్న నక్కలు — ఇవీ నా కంటబడ్డ దృశ్యాలు.

మాష్టారి చితికేసి చూశాను. బక్కపలచని ఆ తెల్లని శరీరం, శరీరానికి మించిన సైజులో వున్న ఆ పెద్ద తల, సన్నటి కాళ్లూ — చేతులూ, ఇవన్నీ ఎర్రని పలచని బట్టలో చుట్ట చుట్టినట్టు, మంటల్లో చిరుశబ్దంతో కాలిపోతున్నాయి.

'మాష్టారూ ... చివరికి మీ బ్రతుకిలా తెల్లవారిందా? నేను ఈ క్షణంలో దురదృష్టవంతుణ్నా? అదృష్టవంతుణ్నా? ... ఎంత గొప్పగా బ్రతికారు మాష్టారూ ... ఆ రోజులన్నీ ఏమైపోయాయి మాష్టారూ ...' నా కళ్లల్లో నీళ్ళు ఆగలేదు. గొంతుకలో దుఃఖం వెలికి రాలేక, లోన ఇమడలేక సతమతమైపోయింది. రుమాలు తీసి కళ్లు తుడుచుకున్నాను.

అరవై ఏళ్ళు నిండిన మాష్టారు, అందరూ వుండి, చివరకు ఎవరూ లేని మాష్టారు, మా బ్రతుకులకు ఒక అర్థం కల్పించి, తన బ్రతుక్కే ఏ అర్థమూ లేదని, చివరికి - ఇలా, చిరునవ్వూ — చేయూతా లేక, ఒక మంచి మాటా — ఒక సానుభూతీ లేక ... ఒంటరిగా, మనుషుల కోసం — వారి మమతల కోసం, ఎదురుచూసి ఎదురుచూసి, చివరికి ఆశ వృధాకాగా, నిసే జమైన కళ్లతో. నిరాశా నిస్పృహలతో, ఆ కుక్కి మంచంలో, అలా కళ్లు మూసారు.

'మాష్టారూ ...' ఆక్రోశించింది నా గుండె.

మాష్టారి శవం నా దుఃఖాన్ని, ఆవేదనని అర్థం చేసుకున్నట్టుగా, తప్ప లేచికూర్చుంది.

నా గుండె వడివడిగా కొట్టుకుంది. ఏం చెయ్యాలో బోధపడలేదు. కాటికాపరి కనబడ లేదు. కాళ్లూ చేతులూ వణికాయి.

ఎవరో ఎప్పుడో అన్నమాటలు గుర్తుకు వచ్చి, నిడుపాటి కర్రకోసం చుట్టూ వెతికాను. చితికోసం తెచ్చిన కర్రల్లో, ఓ పెద్ద కర్ర కనబడింది. అది తీసుకుని, రెండు చేతులతోనూ బలంగా పైకెత్తాను.

నేను చేయబోయేపని నాకు తెలుసు. దుఃఖం కట్టలు తెంచుకుని బయటకురికింది. ధారగా, కళ్లల్లోంచి నీరు, బుగ్గల మీదకు జారిపోతూంది

'క్షమించండి మాష్టారూ..' అంటూ ఆ కర్రతో బలంగా మాష్టారి శవం మీద మోదాను. అది యథాస్థితికి వచ్చింది.

'బదులు తీర్చుకుంటున్నావా అప్పారావ్' అన్న మాటలు విని, వులిక్కిపడ్డాను.

ఎవరివా మాటలు? అక్కడ ఎవరూలేరు. కేవలం భ్రమ. మాష్టారి గొంతులా, ఆయన అన్నట్టు ఓ భ్రాంతి.

'చిన్నప్పుడు వెలబారుగావున్న మీ బ్రతుకులు ఉన్నత మార్గంలో పయనించాలని కొట్టాను. ఇవాళ ఉన్నతంగా లేవబోతున్న నా శవం, నేలబారుగా అయేందుకు నువ్వు కొట్టావ్. బదులు తీరిందిలే అప్పారావ్' అంటున్నారు మాష్టారు.

'ఈ వూరు ఇందుకా రమ్మని రాశారు మాష్టారూ? చాలా సంవత్సరాలకి, మీ చేతి వ్రాతచూపి, అందులోనూ 'ఒకసారి రా. నీతో ఒక ముఖ్య విషయం మాట్లాడాలి' అనే అత్యంత వాత్సల్యపూరితమైన ఆహ్వానం అందుకుని, రెక్కలు కట్టుకుని వచ్చానే! ఈ దృశ్యం చూడ్డానికా? ఏదైతేనేం మాష్టారూ... ఇలా నేను రావడం కూడా మంచిదే అయింది. లేకపోతే... లేకపోతే. మీ చివరి దర్శనం కూడా అయ్యేది కాదు. మీ

## వాహకులు కావాలి

శవానికి కూడా ఏ దుర్గతి పట్టి వుండేదో? అంతా మన మంచికే మాష్టారూ..' అని మనసులో అనుకుంటూండగా, నిన్న మాష్టారి శవ దహనం గురించి జరిగిన చర్చలు కళ్ల ముందు మెదిలాయి.

*   *   *

'అయితే ఏవిటంటారండీ? నేను రావడానికి కుదరదు. మా ఆవిడ కడుపుతోవుంది. ఇంట్లో వప్పుకోరు...'

'అయ్యో...అదెంత పన్నాయనా? బ్రహ్మయ్య ఎలాటి పాడు పనులు చేసినా సాటివాడు. వాడు పొయ్యాడూ అంటే, రావడానికి ఇంత ఆలోచన దేనికి? నాకైతే ఏ అభ్యంతరమూ లేదుగానీ, రేపు మా ఇంట్లో మా మనవడి నామకరణోత్సవం. మా అమ్మాయీ. అల్లుడూ ఇవాళ ఇలాంటి అశుభకార్యం చెయ్యడానికి వప్పుకోరు. అంచేత...'

ఇలా బ్రహ్మయ్య మాష్టారి సాటివారు తప్పించుకున్నారు. కనీసం శవం చూడ్డానికైనా రాలేదు. ఇంటి పక్కనుంచి వెళ్తూ కూడా, ఓ సారి తొంగి చూడలేదు

సాటివారిలోనూ, ప్రజల్లోనూ మాష్టారికి అంత అగౌరవ పరిస్థితి ఎందుకొచ్చిందో అంతటి అప్రతిష్ఠ ఎలా చుట్టుకుందో, నాకెంత ఆలోచించినా బోధపడలేదు.

శవ జాగరం ఒక్కణ్ణే చేశాను. నాకేమీ భయం వెయ్యలేదు. మాష్టారి పండు తమల పాకు వంటి శరీరం, పలిత కేశాలూ, వాడిపోయిన కాళ్ళూ– చేతులూ, అన్నిటికన్న ముఖ్యంగా ఆ విశాల ఫాల భాగం, ఇవన్నీ చూస్తూ పాత రోజులు జ్ఞాపకం తెచ్చుకుంటూ రాత్రంతా గడిపాను.

సాయంత్రం అయిదుగ్గంటలకి మాష్టారు నన్ను చూస్తూ అంతిమ ఘడియల్లో ఇలా మా (తపుత్రపి వెళ్ళిరియగా ఏదో చెప్పబోయి. చెప్పలేక– అలా కళ్ళు మూసారు.

ఆయన నన్ను రమ్మని ఎందుకుపిలిచారు? ఆయన చెప్దామనుకున్న ముఖ్య విషయం ఏమిటి? వీటికి సమాధానం లేకుండానే,




MCA-SS-60-A-Tel

మాష్టారు తరలిపోయారు.

ఎటూ తేలని ఆలోచనలతో. నాచిన్నతనం మాష్టారి ఇంట్లో నేను గడిపిన మధురమైన రోజులు కళ్ళముందు మెదిలాయి.

నాచిన్నప్పుడు. మాష్టారూ - మేమూ ఒక వూళ్ళోనే వుండే వాళ్ళం. ఆయనకు గౌరీపతి ఒక్కడే కొడుకు. అతను మాకు సీనియర్. భార్యపోగా మాష్టారే అతణ్ణి అతిగారాబంగా పెంచి, పెద్ద చేశారు.

నేను అంటరాని వాడినైనా, ఆ భావం తాను ప్రదర్శించక పోవడమేగాక, నాకుకూడా స్ఫురించకుండా నుండేటట్లు ప్రవర్తించేవారు పాఠాలు చెబుతున్నప్పుడు తన పక్కనే కూర్చోబెట్టుకునేవారు.

ఒకసారి చెప్తే, నాకు పాఠాలు బోధపడేవి కావు. అయినా విసుక్కోకుండా, నాకు బోధ పడేవరకూ ఆయన చెప్పేవారు రాత్రిళ్ళు బుడ్డి దీపం పట్టుకుని, మాష్టారింటికి వెళ్ళేవాణ్ని, బైట అరుగుమీద కూర్చుని, చలిలో వణుకుతూ పాఠాలు చదువు తూండే వాణ్ని చూసి — 'ఏరా.. లోపలికి రాకుండా అక్కడ కూర్చుని చదువు కుంటున్నావేం ?.. లోపలికిరా..' అని గదమాయించేవారు.

'మీరూ, అబ్బాయిగారూ— భోంచేస్తున్నా రనీ...' అర్థోక్తిలో ఆగిపోయేవాణ్ని,

'అయితే, మేం భోంచేస్తూ వుంటేనీకేం? అలాంటి మాటలు నాదగ్గర అనకు గౌరీ పతిని, అబ్బాయిగారని ఇకనెప్పుడూ పిలవకు. వాడు నీ స్నేహితుడు. మీ రిద్దరూ ఇంచుమించు సమవయస్కులు. వాణ్ణి పేరుతో పిలు బోధపడిందా ?' అని అనేటప్పుడు ఆయనలోని ఔన్నత్యం ఆ నాటి నా ఎదగని ఎదకు బోధపడలేదుగాని ఆ తర్వాత తలుచుకుంటే ఆ మహామనీషికి హృదయంలోనే నీరాజనార్పించాను.

హైస్కూలు చదువంతా మాష్టారి చలవతోనే అయిపోయింది. అప్పటికే గౌరీపతి పట్నంలో కాలేజీలో జాయినయాడు. మాకు ఆ వూళ్ళో తిండి గడవటం కష్టమై పోయి, నాన్న మరో వూరు పోదామన్నాడు. మాష్టారు ఈ మాటలు విని ఎంతో బాధ పడ్డారు.

'ఒరే అప్పారావ్ నువ్వు బుద్ధిమంతుడివి. శ్రద్ధగా చదివి పైకిరా. అంతేగాని, ఈ పనీ ఆ పనీ చేసి చదువు మానుకోకు. నువ్వు మంచి హోదాగల ఉద్యోగస్థుడవై నాకు కనబడాలి. తెల్సిందా ? అనకూడదేమోగాని, నేను రాలిపోయేలోగా నిన్ను మంచి పొజిషన్‌లో చూడాలి. అదే నా కోరిక. నా ఆశీస్సులు నీకు ఎప్పుడూ వుంటాయి. వెళ్ళిరా' అని ఎంతో బాధతో సాగనంపేరు.

మా నాన్న, అమ్మ, అక్క, నేను అంతా కలిసి జీవనభృతికి దేశాల పాలైనాం.

తర్వాత నాటికి నేడు మాష్టార్ని ఈ వూళ్ళో ఈ దశలో చూశాను. ఆయన ఆ వూరికి వచ్చి రెండేళ్ళయిందిట.

గౌరీపతి గురించి వాకబు చేశాను. ఏదో పరాయి రాష్ట్రంలో వుంటున్నాడని, వివాహ మైందని తెలిసింది.

మాష్టారి మరణవార్త అతనికి తెలియ జేద్దామని చిరునామా కోసం ప్రయత్నిస్తే, 'ఈ శవ దహనంచేసి, వాడికి కూడా కుల భ్రష్టత్వం సంక్రమింప జెయ్యడం దేనికి ? అయినా బ్రహ్మయ్య చేసిన ఛండాలపు పనికి వాడు వచ్చినా ఇటుకేసి రానని చెప్పి, మరీ వెళ్ళిపోయాడు...' అని అన్నారు వీధి చివరి సోమయాజులుగారు.

ఎలా అయితేనేం, గౌరీపతి చిరునామా సంపాదించి, అతనికి టెలిగ్రాం ఇచ్చాను. అతను వస్తాడేమో అని ఆ మర్నాడు మధ్యాహ్నం వరకూ చూశాను. రాలేదు.

శవాన్ని అలా ఎంతసేపు వుంచటం ? వాహకుల కోసం ప్రయత్నించి, విఫలమై— పంచాయతీ ఆఫీసుకి రిపోర్టు యిచ్చాను.

సర్పంచ్ పాపం విచారించి— 'ఏటోనండి బాబూ! ఇంత బతుకూ బతికిన పంతులు గారి శవం ఎత్తటానికి కూడా యెవ్వరూ రాటంలేదు. అతగాను అలాంటి పని చేసి వుండక పోవల్సింది. సివర్రోజుల్లో ఆయన కలాటి బుద్ధి ఎందుకు పుట్టిందో? కన్న కొడుకు కూడా కాదనుకున్నాక, మరి ఇతర్లకేటి కావాలండి? ఏదో దేవుడు పంపినట్టు పంతులుగారి స్టూడెంటునని సెప్తున్నారు. మరేం చేద్దామంటారు?...' అన్నాడు.

'మాష్టారూ... అంత కాని పని ఏం చేశారు మాష్టారూ' అని గట్టిగా— వినిపించని, కనిపించని ఏ లోకాలకో వెళ్ళిపోయిన మాష్టారిని అడగాలని అనిపించింది.

'మా మేష్టారేం చేశారండీ?'— తెగించి సర్పంచిని అడిగాను, ఏం వినాల్సి వుంటుందో అనే బెంగతోనే!

'ఏం చేస్తే ఏం గానీ, ముందు శవ

దహనం గురించి ఆలోచించండి... యెవ్వరూ లేకపోతే, వెట్టి వాళ్ళని పంపిస్తాను. చెప్పండి మరి. ఏంత పెద్ద మహారాజ పంతులు...' అన్నాడు సర్పంచి, అంత దాకా చుట్ట వెలిగిస్తూ.

గుండెలమీద సమ్మెట పోట్లు పడ్డట్టైంది.

'అయ్యో - మాష్టారూ! అజ్ఞాన మనే చీకటిని తొలగించి, అనేక వందల ఇళ్ళల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగించిన మీకా— చివరికి ఇలాంటి దుస్థితి పట్టింది! అయితేనేం మాష్టారూ! మీరు ఎవర్ని ఎక్కువగా ప్రేమించేవారో— వారే మీ చివరి మజిలీకి కూడా వాహకులుగా తోడుగా వస్తున్నారు...' అనుకున్నాను.

సర్పంచి కబురు చెయ్యగా, ముగ్గురు మనుషుల దొరికారు మరి నాలుగో కొమ్ము ఎలా?

ఆలోచించి 'నేనులేనూ?' అనుకున్నాను. మాష్టారి శవాన్ని పాడెకుకట్టి, మేం నలుగురం మోసుకు వెళ్తుంటే, ఆవీధిలో వున్న అగ్ర కులస్థు లందరూ—

'ఎలాటి పని చేస్తే, అలాంటిఫలితమే దక్కుతుంది'

'హానటన్ వాసిన ప్రాత కన్న కీడా మా గేండ్లు చింతించిరన్ ' అని తలొకరూ తలో విధంగా నిందించారు.

**Statement about ownership and other particulars about newspaper**

**ANDHRA SACHITRA VARA PATRIKA**

FORM IV (See Rule 8)

1. **Place of Publication :** Vijayawada
2. **Periodicity of its Publication :** Weekly
3. **Printer's Name :** Sri S. Nageswara Rao
   Whether citizen of India : Yes
   Address : 16, Luz Avenue, Mylapore, Madras-4
4. **Publisher's Name :** Sri S. Nageswara Rao
   Whether citizen of India : Yes
   Address : 16, Luz Avenue, Mylapore, Madras-4
5. **Editor's Name :** Sri S. Radhakrishna
   Whether citizen of India : Yes
   Address : 16, Luz Avenue, Mylapore, Madras-4

**Names and addresses of Individuals who own the newspaper and partners or share holders - holding more than one percent of the total capital :**

| Names | Addresses |
|---|---|
| 1. Mr. S. Radhkrishna, | 16, Luz Avenue, Mylapore, Madras-4 |
| 2. Mr. S. Nageswara Rao | Do |
| 3. Mrs. S. Kamakshamma | Do |
| 4. Mrs. S. Rajeswari | Do |
| 5. Mrs. S. Seshamma | Do |
| 6. Mr. S. Sreeramamurty | 14/15, Luz Church Road, Madras-4 |
| 7. Dr. P. S. N. Murthi, | P. O. Yellamanchili, Vizag Dt. |

**I, S. Nageswara Rao, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.**

**S. NAGESWARA RAO**

**1-3-1977 Signature of Publisher.**

# వాహకులు కావాలి

'చూడవె మంగతాయారూ! చేసినపనికి చివరికి వెట్టి వాళ్లు వచ్చి ఈడ్చుకెళ్తున్నారు బ్రహ్మయ్యశవాన్ని' అని, సోమయాజులు గారి భార్య అనడం స్పష్టంగా నా చెవిని పడింది.

మాష్టారి శవాన్ని మోస్తున్న మిగిలిన ముగ్గురూ ఆవూళ్లో అందరికన్నా ఉన్నతంగా కనిపించారు నాకు.

వాళ్లని వెట్టివాళ్లని చులకనగా అన్న వాళ్లు వెర్రి వాళ్లు వాళ్ల చేత వెట్టిచాకిరీ చేయించి, వాళ్లకి వెట్టివాళ్లని ముద్రవేసింది, ఈ అహం భావులే! ఆరోజులు పోయాయి. అందరం మనుషులమే, జగతిలో జాతులు రెండే. అవి ఆడ—మగ. మిగతా అన్ని జాతులూ మన కుంచె నుంచివచ్చిన వర్ణాలే- అని మనసులో అనుకున్నాను.

* * *

మాష్టారి శవం పూర్తిగా పంచభూతాల్లో కలిసిపోయింది. కణకణలాడుతున్న చితివద్దకు వెళ్ళి, అత్యంత పవిత్రమైన ఆ అగ్నిలోకి చూసి 'మాష్టారు! మీరూ ఇంత పవిత్రమైన వారేనే! అయితే, మిమ్మల్ని లోకులెందుకిలా నిందిస్తున్నారు మాష్టారూ' అనుకుని ఆ చితాగ్నికి అంజలి ఘటించి వెనుదిరిగాను.

*

'పంతులు బాగానే వుండీవోడయ్యా! కొడుక్కి పెళ్ళి చేశాక మళ్ళా ఇతగాడికి ఆడదానిమీద మనసు మళ్ళింది గాబోలు. అంత ముసలి వొయస్సులోనూ కులంగాని కులందాన్ని తెచ్చి కులకడం మొదలెట్టాడు. అంతే. బురదలో కూరుకుపోయాడు' ఎవరో అంటున్న మాటలు విని నమ్మలేకపోయాను.

'మాష్టారేమిటి? ఇలాంటిపని చెయ్యడమేమిటి? ఇందులో ఏదో విడదియ్యలేని రహస్యం వుండితీరాలి' మాష్టారు అలా ఏన్నటికీ చెయ్యరు. అనుకుని, ఆ మాట్లాడుతున్న వాళ్లదగ్గరికి వెళ్ళి మాష్టారు గురించి వివరంగా చెప్పమని అడిగాను.

'ఇందులో సెప్పడానికేటుందండి? అతగాను మొగాడు కాదేటి, అప్పంగా మంచి వొయసులోవున్న ఆడదాయిని కాదనడానికి? మాట్లకేట్లేగాని ఇగో ఇక్కడికి రెండు మైళ్ళుంటాది, ఆ మామిడితోపు ఏవకాతల వుంటాది. లచ్చిపురం అక్కడికెళ్ళి అడుగు [illegible] యేరైనా సెప్తారు' అని పకపక నవ్వేరు.

వాళ్ల మాటలకి పరమ అసహ్యం వేసింది. మరేం మాట్లాడకుండా లచ్చింపురం బయలుదేరాను.

వెన్నెల రాత్రుళ్లు కావటంవల్ల తోవ చక్కగావుంది అరగంటలో వూరు చేరి వాకబు చేశాను. వూరికి చివరవున్న పాక చూపించారు.

పాక ముందు నిల్చుని 'ఎవరో లోపల' అని పిల్చాను.

చేత్తో బుడ్డి దీపంతో ఓ స్త్రీమూర్తి తలుపు వంటి తడకతీసి బయటకు వచ్చింది.

ఆమెను చూసి నివ్వెరపోయాను. నేను ఏం చూస్తున్నానో నాకేం అర్థం కాలేదు. నేను నిల్చున్న నేల రెండుగా విడిపోయి లోపలికి కృంగిపోతున్నట్టు ఫీలయ్యాను.

ఆ స్త్రీ ఎవరో కాదు. గత ఏడాది, ఓ రాత్రికి రాత్రికి ఇంట్లో చెప్పకుండా వచ్చేసిన మా అక్క.

నోట మాట రాలేదు.

'అక్కా...నువ్వా...'అన్నాను వణుకుతూ.

'ఏట్రా... అప్పయ్యా... నువ్వటా... ఎట్రో, ఎలగొచ్చావురా ఇక్కడికి... రారా... లోపలికి రారా...' అంటూ ఆమె నన్ను లోపలికి రమ్మంది. ఇంతలో లోపల పసిపిల్ల ఏడుపు వినపడ్డంతో, ఆమె వెనుదిరిగింది. నేను అనుసరించాను.

నులక మంచం మీద నన్ను కూర్చోమంది ఉయ్యాల్లో బిడ్డని వొళ్లోకి తీసుకుని, మంచం దగ్గరగా నేలమీద కూర్చుంది, బిడ్డకి స్తన్యం ఇస్తూ.

ఆమె కళ్ళు వర్షిస్తున్నాయి. దుఃఖం పెల్లుబుకులోంది.

'ఐతేట్రా...అమ్మ, అయ్యా బావున్నార్రా... నాన్సేసిన బుద్ధిమాల్న పనికి ముఖం సెల్లక ఇల్లొగ్గిసి వొచ్చేసి, సావాలనుకున్నాను. తోవలో బెమ్మయ్య పంతులని పక్కూర్లో వుంతున్నాడ్నే— ఆయన నన్ను రచ్చించి, సావకూడ దన్నారు. ఎంత సెప్పినా ఇనుకోకండా ఆర్నింటికి తిసికెళిపోవచ్చారు! వూరు వూరంతా ముక్కున ఏలేసుకుంది. బేపనయ్య, సెండాలపుదాన్ని ఇంటికి తెచ్చినాడంటే— ఇంటికి తెచ్చినాడని, గగ్గోలు నెగిసిపోయింది. ఆ మాటలకి నన్ను వొదిలేస్తే, నానెక్కడ సచ్చిపోతానో అని ఆ పంతులుగారు

# వారఫలం

మహేష్

4-3-1977 శుక్రవారం మొదలు

10-3-1977 గురువారం వరకు

**మేషం :—** వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు బాగుంటాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

**వృషభం :—** మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో మీ అంచనాలు తారుమారు కావచ్చు. స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

**మిధునం :—** వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు వాయిదా పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ముందుముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం :—** మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

**సింహం :—** ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులకు కల్సుకొంటారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు లభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

**కన్య :—** వ్యతిరేకమైన వార్తలను వింటారు. సాహసిక వ్యవహారాల్లో సఫలం రాగలదు. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

**తుల :—** వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో చికాకులు కలుగుతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**వృశ్చికం :—** ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం ఆఖరులో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

**ధనుస్సు :—** ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

**మకరం :—** చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో అనుకూలమైన వార్తలను వింటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

**కుంభం:—** ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది. సాటివారిలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. వ్యాపారంలో చికాకులు ఏర్పడతాయి. వారం ఆఖరులో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం :—** రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సాటివారితో మాట పట్టింపులు తగవు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

---

బయపడి, అల్లాంటప్పుడు విదిరించి, నన్ను వుండమన్నారు. వోరే అప్పయ్యా, నా ఇవరా లడిగి సిర్నామా ఇమ్మని ఒహాటే బలవంతం సేసారు. నానియ్యనని మంకుపట్టు పట్టి నాను. సివరకి, ఈ మద్య నా సంగతి సెప్పక పోతే, తనమీద పెమాణం అన్నారు. సెప్పాను. ఆ పంతులుగోరు ఎంతో ఆచ్చెరపోయారు. నువ్వు ఆ పంతులు బాబుకాడే సదువుకున్నావటకదంటా. మన కుటుమానం గురించి అంతా తెల్సుకుని ఎంతో బాదపడిపోనార్రా. మనవంతా ఒకూళ్లోనే వుండీ వోళ్ళమని సెప్పారు. నేను అప్పుడు పెద్దమ్మ దగ్గిరుండీదాన్ని కదరా. అందుకు నాకు తెల్దు ఆయన. ఎవురేటన్నా—నిన్ను వొగ్గను. పెసవం వొచ్చీవరకూ ఈడనే వుండమని బలవంతం సేసారు.

బాబుని వూళ్లో అందరూ ఎలేసేసినారు. బాబుకి మంచినీళ్లుకూడా దొరక్కుండా సేసారు. నాను బావికాడికెళ్లకుండా సికాకు పెట్టేరు. ఎన్నెన్ని ఈనమానాలైనాయో సెప్పలేను. అయినా పంతులు బాబుమాత్రం పెసవం అయ్యీ వరకూ మాటాడొద్దన్నారు. సివరికి పెసవం అయ్యాక, నేనే అన్నాను ఆ బాబుతో— 'ఏరే వుంటాను, సచ్చిపోను-పర్లేదని!-' ఇనగ్గానే ఏం బాబు సివరికి వప్పుకుని, ఈవూళ్లో ఈయిల్లు తీసుకుని, నన్నిక్కడుంచారు. అతగాను మాములుమనిషి కాదరా. దేవుడు....' అంది నిట్టూరుస్తూ.

బిడ్డ వేపు చూశాను. వచ్చగా బంగారంలా వున్నాడు. మాఅక్క నాలాగే బాగా నలుపు.

'అయితే ఈ బాబు....'

'ఏటనుగు తావునేరా... పాడుపని జరిగిపోయింది. మనూరి కరణం గోరు.....'ఆగిపోయింది.

* * *

మాష్టారు నాకురాసిన లేఖలోనిఅంతర్యం బోధపడింది. అయన్ని ఆవూళ్లో అంతా ఎందుకంత చులకనగా చూశారో అర్థమయింది.

గొప్ప సంఘసంస్కారల కోంకి చెందిన మాష్టారికి మనస్సులోనే నమస్సులర్పించాను.